



ఇల్లందలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎర్రబెల్లి స్వర్ణ





వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో జనహిత పాదయాత్రలో పాల్గొన్న మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్

బీజేపీది దొంగ ఓట్ల రాజకీయం

- వాటితోనే రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు గెలిచారు
- పేదోడికి న్యాయం చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వడం లేదు
- బీసీ రిజర్వేషన్లపై నాటకాలు ఆడుతున్నారు
- పౌరుషాల గడ్డకు రావడం సంతోషంగా ఉంది
- టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్
- వర్ధన్నపేటలో హోరెత్తిన 'జనహిత పాదయాత్ర' సభ
- హాజరైన మంత్రి సురేఖ, ఎమ్మెల్యేలు

వర్ధన్నపేట రూరల్/వర్ధన్నపేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి) : ఓరుగల్లు నుండి తొలి, మేటి నక్సలైట్లు వచ్చారని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా రాజకీయాలకు అడ్డా, పౌరుషాల గడ్డకు నిదర్శనమని స్పష్టంచేశారు. కాంగ్రెస్ జనహిత పాదయాత్ర సందర్భంగా వర్ధన్నపేటలోని అంబేడ్కర్ సెంటర్‌లో జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్ రావు అధ్యక్షతన సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. 'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఫలితం.. మీ ఉత్సాహంలో తెలుస్తోంది... పేదల జీవితాల్లో సొంతింటి కళ కనపడుతోంది.'. అని అన్నారు. రేషన్ కార్డులు పదేండ్ల కాలంలో కేసీఆర్ ఎవరికి ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ దేశంలో ఎన్నో పార్టీలు పాదయాత్రలు చేశాయన్నారు. పదేండ్లు కేసీఆర్ అడుగడుగున మోసం చేసి ఇంటికి వెళ్లి ఫాంహౌస్‌లో కూర్చున్నాడని, దోచుకున్న సొమ్మును ఇవ్వమంటే సుప్రీం కోర్టుకు వెళ్లాడని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కనుమరుగవుతోందని, అన్నాచెల్లెల మధ్య వార్ నడుస్తోందన్నారు. బీజేపీ మూడో సారి దేశంలో అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ ఓట్ల చోరీ జరిగిందని సాక్షాలతో నిరూపిస్తే విచారించకుండా ఎన్నికల కమీషన్ నరేంద్ర మోదీకి వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. ముంబయిలోని ఓ ఇంట్లో 49 ఓట్లు ఉండొచ్చా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన ఎంపీ సీట్ల వెనక కుట్ర ఉందని, మాకు అనుమానం ఉందని, కుండబద్దలు కొట్టి దాని పై చెప్తున్నామని విమర్శించారు. తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, తెలంగాణలో గెలిచిన బీజేపీ అభ్యర్థుల పట్ల అనుమానాలు ఉన్నాయన్నారు. ఓట్లు దొంగిలించే సంస్కృతి, ఎప్పుడు అధికారంలో ఉండాలని బీజేపీ పార్టీ, ప్రధానమంత్రి

(మిగతా 7వ పేజీలో...)

మాది పేదల ప్రభుత్వం : ప్రభుత్వ సలహాదారుడు వేం

పేదోని పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజాదరణ వస్తున్న ప్రభుత్వం మనదేనని ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను తెలుసుకోవడానికి వచ్చారని గుర్తు చేశారు. రూ. 70వేల కోట్లు రైతాంగానికి ఖర్చు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్వంగా చెప్పుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉన్నాయని తెలిపారు. జనహిత పాదయాత్ర ఉద్దేశమే ప్రభుత్వ పథకాల తీరును గుర్తు చేయడానికని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్రపతి భవన్ వరకు కొట్లాడుతున్నామని స్పష్టం చేశారు. ప్రజల వద్దకు వచ్చిందే మన ప్రభుత్వ కార్యక్రమాలు తెలియచేయాలన్నారు.

వర్ధన్నపేటలో అభివృద్ధి నిల్ : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట నియోజకవర్గంలో పదేండ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆరోపించారు. కాంగ్రెస్ నినాదమే మన కర్తవ్యమని తప్పకుండా అందరూ కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలుగా పనిచేయాలన్నారు. కార్యకర్తలు తనను క్షమించాలని పోలీసులు వారి పని చేశారని, సెక్యూరిటీ పరంగా వారు చేసిన పనులను తప్పుగా భావించకూడదని సూచించారు. వర్ధన్నపేటకు రూ. 200 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరినీ భుజస్కందాల పై వేసుకుని గెలిపిస్తానని తెలిపారు. రైతులకు కాపాడుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఓట్ చోరీ ఎలా జరిగిందో స్పష్టం చేశారని, బీజేపీ దొంగలు ఓట్లను చోరీ చేశారని ఆరోపించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి కాకుండా చేశారని, మతతత్వ పార్టీని పొలిమేరలకు కూడా రానివ్వద్దని, ఆ పార్టీని తరిమి కొడతామని హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబం మాత్రమే తెలంగాణలో బాగుపడ్డదని ఆరోపించారు.



వర్ధన్నపేట కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్ నేతల అభివాదం



వర్ధన్నపేట కార్నర్ మీటింగ్‌కు హాజరైన ప్రజలు



యాత్ర ద్వారా ప్రజల చెంతకు...

మంత్రి కొండా సురేఖ

గతంలో అధికార పార్టీలో ఉన్నవారు ఎవరు పాదయాత్ర చేయలేదని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉండికూడా పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని తెలంగాణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వైద్యం కోసం ఎన్నో కార్యక్రమాలు ఈ ప్రభుత్వం తీసుకుంటుందని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ప్రభుత్వ పథకాలను తీసుకెళ్తేనే మన పార్టీ గెలుస్తుందని కార్యకర్తలకు సూచించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలుగా గెలవాలంటే ప్రజల్లో మన ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకెళ్లాలన్నారు.



స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి..

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్

వర్ధన్నపేట రూరల్/వర్ధన్నపేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. కార్నర్ మీటింగులో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన వారందరికీ ఇచ్చే విధంగా పనిచేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నారని, ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నారన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించే దిశగా కార్యకర్తలు పనిచేయాలన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరిట మోసం

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు



అరెస్టు చేసిన నిందితున్ని చూపిస్తున్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

ఏటూరునాగారం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉద్యోగాలను ఇప్పిస్తానని నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈమేరకు వివరాలు వెల్లడించారు.

ఖమ్మం జిల్లా కవిరాజ్‌నగర్ గ్రామానికి చెందిన తేజావత్ అనిల్ నాయక్ అలియాస్ కేతన్ తనకు హైదరాబాద్‌లోని రాష్ట్ర సెక్రటేరియట్‌లో సీనియర్ ప్రభుత్వ అధికారులతోపాటు రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి నిరుద్యోగ యువతను టార్గెట్ చేశాడు. నకిలీ ఐడీ కార్డులు, జీవో కాపీలు చూపించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేశాడు. ఇదే క్రమంలో 2019లో ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన గొంది లావణ్యను ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. లావణ్యతోపాటు ఆమె స్నేహితులు ఇర్పా రామకృష్ణ, ఇర్పా శ్రీలేఖ, గొండి మురళీకృష్ణ, బోదెబోయిన ప్రశాంత్, జిమ్మిడి నర్సింహరావు, చెన్నూరి మహేశ్వరి, ఉమా శంకర్, చైతన్య, మన్మథరావు, కల్యాణ్ దొర, యాలం పద్మ, సుమ, సరిత, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, పవన్, ఇమామ్, అజ్మల్, మహేశ్, లక్ష్మి, ఆదిలక్ష్మి, సుమలత, తాళ్ల సునీల్, పార్వతి, మురళిని కూడా ఈ తరహాలోనే మోసగించాడు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో మొత్తం 28 మంది నుంచి రూ. కేతన్ రూ. 72 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఇచ్చినా ఉద్యోగాలు రాకపోవడంతో బాధితులు వెంకటాపురం పోలీసులను ఆశ్రయించగా ఈనెల 16న కేసు నమోదైంది. సోమవారం వెంకటాపురం ఎస్సై తిరుపతిరావు తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన అనిల్ నాయక్‌ను అరెస్టు చేశారు. నిందితుడిని తనిఖీ చేయగా రెండు నకిలీ జీవో కాపీలు లభించాయని ఏఎస్పీ వెల్లడించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి

అందుబాటులోకి టోల్‌ఫ్రీ

భూపాలపల్లిటౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే టోల్‌ఫ్రీ నంబరు 1912 ద్వారా సమాచారం అందించి పరిష్కరించుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా అధికారి మల్చూర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతులకు విద్యుత్ వాడకం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు విస్తృ ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. జీరో విద్యుత్ ప్రమాదాలే లక్ష్యంగా సర్కిల్‌లోని డీఈ టెక్నికల్ అధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించి విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగానే రైతులకు తలెత్తుతున్న సమస్యల పరిష్కరించడానికి పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రైతులకు తప్పని యూరియా తిప్పలు

- తాడిచర్లలో గంటల కొద్దీ నిరీక్షణ - 6వ పేజీలో...

187 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు

- పెట్టుబడిదారులు ముందుకురావాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



మైలారం గుట్టపై ఇండస్ట్రీయల్ మ్యాపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గణపురం, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధి మైలారం గ్రామ శివారులోని గుట్టల్లో 187 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. రెవెన్యూ, ఇండస్ట్రీయల్, పోలీసు తదితర శాఖల అధికారులతో కలిసి గుట్టపై చేపట్టనున్న ఇండస్ట్రీయల్ పార్కు స్థలాన్ని ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. పరిశ్రమల ఏర్పాటు చేసుకోవడానికి ఔత్సాహిక పెట్టుబడిదారు లు ముందుకురావాలని ఆయన కోరారు. మైలారం గ్రామ శివారులోని 204/1, 205/1 సర్వే నంబర్లలో 187ఎకరాల భూమి ఉందన్నారు. ప్రభుత్వ భూమి దుర్వినియోగం కాకుండా ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు కేటాయించామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రుల కృషితో ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని టూరిజం, ఎడ్యూకేషన్ హ బ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఇండస్ట్రీస్ పార్కు కోసం 60 ఎకరాల్లో 197 ప్లాట్లు కేటాయించినట్టు వ వివరించారు. చదరపు గజానికి రూ. 1,600 చొప్పున టెండర్ కూడా త్వరలో ఓపెన్ చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యూకేషన్ హబ్‌కు 40 ఎకరాలు, కేంద్రీయ విశ్వ విద్యాలయానికి 10 ఎకరాలు, సైనిక్ స్కూ ల్‌కు 20ఎకరాలు, అగ్రికల్చర్ మార్కెట్ యార్డుకు 15 ఎకరాలు కేటాయించినట్టు చెప్పారు. ఇప్పటికే రోడ్డు పనులకు రూ. 4 కోట్లు ఖర్చు చేశామని, మరో 15కోట్ల నిధులు సమకూరుస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో భాస్కర్, ఇండస్ట్రీయల్ అధికారి సిద్ధార్థ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం చెల్పూరులోని జిల్లా ఫొటో గ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి హాజరయ్యారు.

హాస్టల్స్‌లో ఆహార నాణ్యతపై దృష్టి పెట్టాలి

- అధికారులతో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



8

కరెంటు సౌకర్యం కల్పించాలని

కలెక్టరేట్ ఎదుట ధర్నా



ములుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న లబ్ధిదారులు

గోవిందరావుపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసి కరెంటు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో గల డబుల్‌బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులు సోమవారం ములుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు పొదిళ్ల చిట్టిబాబు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయి ఎనిమిదేళ్లు అవుతోందని, ఇప్పటి వరకు కాలనీలో విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు ఏర్పాటు చేయలేదని, దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈవిషయాన్ని గతంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, లేనట్లయితే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వేంపల్లి శ్రీను, ముక్క వరలక్ష్మి, నీలవేణి, భైరబోయిన నరేష్, బండ సారమ్మ, ఫాతిమా, దుర్గమ్మ, శ్రీను, చెరుకుల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తప్పని తిప్పలు

యూరియా కోసం గంటల కొద్దీ నిరీక్షణ

మల్హర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారు. గంటల కొద్దీ క్యూలో నిల్చొని నిరీక్షిస్తున్నారు. సరిపడా యూరియా రాకపోవడంతో వారికి తిప్పలు తప్పడం లేదు. భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులు సోమవారం బారులుతీరారు. సుమారు రెండు వందల మంది ఉదయం 8 గంటలకే కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వారం రోజుల క్రితం యూరియా లోడ్ సరిపడా రాక పోవడంతో రైతులకు సరిగా అందలేదు. సోమవారం లోడ్ వస్తుందన్న సమాచారం ఉండటంతో తాడిచర్ల, మల్లారం, పెద్ద తూండ్ల, వల్లెంకుంట, ఎడ్లపల్లి, రుద్రారం, చిన్నతూండ్ల, కొయ్యూర్ తదితర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమ వంతు కోసం చెప్పులను క్యూలో పెట్టారు. 444 యూరియా బస్తాలతో లారీ లోడ్ రాగానే ఒక్కసారి రైతులందరూ గుమిగూడారు. గత లారీ వచ్చిన సమయంలో బస్తాలు అందని రైతుల వద్ద నుంచి కాగితాలు తీసుకున్న కార్యాలయ స్బింది ఇప్పుడు కొత్తగా వచ్చిన వారికి టోకెన్లు ఇవ్వడంతో కాసేపు గందరగోళం ఏర్పడింది. గోదాంలోకి రైతులు చొచ్చుకొని వెళ్లారు. దీంతో మహిళా రైతులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. అధికారులు బస్తా లను రైతులకు ఇచ్చేందుకు కౌంటర్ ఏర్పాటుకు రెండు, మూడు సారు మార్చడంతో రైతులు విసుక్కున్నారు. తీవ్ర గందరగోళ పరిస్థితుల దృష్ట్యా కాసేపు టోకెన్ల పంపిణీ ఆగిపోయింది. ఆ తర్వాత పోలీసుల సహకారంతో కార్యాలయ సిబ్బంది రైతులను లైన్లలో ఉంచి టోకెన్లను అందించారు. నాలుగు గంటల నిరీక్షణ అనంతరం ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేశారు.


క్యూ లైన్లో ఉంచిన పాదరక్షలు



తాడిచర్ల పాక్స్ కార్యాలయం వద్ద గుమిగూడిన రైతులు


మంత్రితో మాట్లాడుతున్న నాయకులు

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

భూనిర్వాసితులకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి

మల్హర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని జెన్కో భూ ఉపరితల బొగ్గు గనుల డేంజర్ జోన్ నిర్వాసితులకు న్యాయం చేకూర్చేలా కృషి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని సోమవారం కలిశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని, డేంజర్ జోన్ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. త్వరలోనే ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ధన్నపునేని అశోక్‌రావు, ఇందారపు చంద్రయ్య, బొబ్బిలి రాజు, ధన్నపునేని సురేష్‌రావు, అర్ని ఉదయ్, పుప్పాల రాజు, పైడాకుల సమ్మయ్య, ఐలయ్య తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆశా కార్యకర్తల ధర్నా


కలెక్టరేట్ ఎదురుగా ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

ములుగు రూరల్, ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తలు ములుగు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల పారితోషికాల జీవో ప్రకారం ఇస్తున్న వేతనాన్ని తగ్గించి ఇస్తామని ఆరోగ్య శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫిక్స్‌డ్ వేతనాన్ని నిర్ణయిస్తూ కొత్త జీవో అమలు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ దివాకరకు నేతలు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. దావూద్, నాయకులు కొప్పుల రఘుపతి, గుండెబోయిన రవి గౌడ్, ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. నీలాదేవి, చుంచు మంజుల, శ్రావ్య, కవిత, దేవి, సరిత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో విద్యుత్ లైన్‌మన్ మృతి


శ్రీనివాస్(ఫైల్)

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో విద్యుత్ లైన్‌మన్ మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీలో సోమవారం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ కాలనీకి చెందిన పడాల శ్రీనివాస్(50) విద్యుత్ శాఖలో జిల్లా కేంద్రంలోని పాత బజారులో లైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 20న ఇంటినుంచి విధులకు బయలుదేరేందుకు సిద్ధమౌతున్న క్రమంలో ఒక్కసారిగా బీపీపెరిగి కిందప డిపోయాడు. కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమిం చడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ క్రమంలో సోమవారం తెల్లవారు జామున గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య మాధవి, కుమారుడు జీవన్, కుమార్తె మైత్రి ఉన్నారు. లైన్‌మన్ శ్రీనివాస్ హఠాణ్మరణం తెలుసుకున్న జిల్లా విద్యుత్ శాఖ అధికారి విజేందర్‌రెడ్డి, డీఈ విజయ్, ఏడీఈ ప్రశాంత్, ఏఈలు నవ్య, సంగీత, సిబ్బంది శ్రీనివాస్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా మృతుడు శ్రీనివాస్ ఐఎన్‌టీయూసీ అసోసియేషన్‌లో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

బీజేపీ నేతలు కీర్తిరెడ్డి, నిషీధర్‌రెడ్డి

చిట్యాల, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలకు ముందుకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నిషీధర్‌రెడ్డి విమర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేశ్ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కీర్తిరెడ్డి, నిషీధర్‌రెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటీఐ కళాశాను ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని వరికోల్‌పల్లి రైతుల భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని, పురాతన ఆలయాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో సరిపడా సంఖ్యలో వైద్యులను నియమించాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇమామ్ బాబాకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వెన్నంపల్లి పాపయ్య, నాగపూరి రాజమౌళి, ప్రసాద్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికిరణ్, నాయకులు పెండిల రాజు, గొర్రె శశి, గోపాల్‌చ మైదం శ్రీకాంత్, జగ్గయ్య, చెక్క నర్సయ్య, మందల మొగిలి, రవీందర్, అనిల్, శ్రీహరి, సాంవమి, ఐలయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాలలో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద

● 3.41లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్ రూరల్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. 3.41లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 85గేట్లను ఎత్తి, నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద 4.70 నీటిమట్టం మీటర్లు నమోదైంది.

గొత్తికోయలపై దాడులు ఆపాలి

ములుగు టౌన్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): గొత్తికోయలపై అటవీ శాఖ అధికారులు చేస్తున్న దాడులను నిలిపివేయాలని ఎంసీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ములుగు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఎంసీపీఐ కేంద్ర కమిటీ నాయకుడు సాంబయ్య మాట్లాడుతూ బాలన్నగూడెం గ్రామ పంచాయతి పరిధిలోని 40 మంది గొత్తికోయ తెగకు చెందిన గిరిజన కుటుంబాలు పదేళ్లకు పైగా నివాసం ఏర్పర్చుకొని జీవనం కొనసాగిస్తున్నారని, జీవనోపాధి కోసం పోడు చేసుకొని వ్యవసాయం చేస్తుండగా ఫారెస్టు అధికారులు దాడి చేయడం అమానుషమని విమర్శించారు. అనంతరం కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ దాసరి ముత్తయ్య, కొరుస లక్ష్మణ్, వట్టం జగన్, తెల్లం లక్ష్మీనర్సయ్య, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఏపీవోకు గిరిజనుల వినతులు

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో 20 వినతులు వచ్చాయి. ఏపీవో వసంతరావు గిరిజనుల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. వెంకటాపురం, ఏటూరునాగారం, గోవిందరావుపేట, మంగపేట, ములుగు, వెంకటాపూర్, తాడ్వాయి మండలాల నుంచి గిరిజనులు తరలి వచ్చి ఏపీవోకు తమ గోడును విన్నవించారు. జీవనోపాధికి ఆర్థిక సహాయం, మేడారంలో జాతర అభివృద్ధి పనులు, గిరి వికాసం పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పోడుభూములకు పట్టాలు, సీఆర్టీలుగా ఉద్యోగావకాశాలు, సీసీ రోడ్ల నిర్మాణాలు తదితర సమస్యలపై ఏపీవోకు గిరిజనులు వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో సురేష్‌బాబు, మేనేజర్ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్, పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


కార్యనిర్వాహణ అధికారి నుంచి ఉత్తర్వుల కాపీని అందుకుంటున్న అర్చకుడు

కాళేశ్వరాలయంలో విధుల్లో చేరిన అర్చకులు

మహదేవపూర్ రూరల్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవ స్థానంలో కొత్తగా పలువురు అర్చకులు విధుల్లో చేరారు. కార్యనిర్వాహణాధికారి మహేష్ చేతుల మీదుగా సోమవారం నియాకమక పత్రాలను అందుకున్నారు. దేవస్థానంలో కొత్తగా అర్చకులను నియమించేందుకు ఇటీవల రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో ఎంపికైన సంగబట్ల విజయ్‌కుమార్, రావుల రాజకుమార్, త్రిపురారి శ్రావణ్ కుమార్, కాకిరాల పవన్ శర్మ అర్చకులుగా విధుల్లో చేరారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఈ నియామకాలు చేపట్టినట్టు ఈవో తెలిపారు.

నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): వినాయకచవితి నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, వైద్య ఆరోగ్య, దేవదాయ, అగ్నిమాపక, విద్యుత్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో ఆయన కలెక్టరేట్‌లో సోమవారం సమావేశమయ్యారు. గణేష్ నవరాత్రులు, నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్షించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, వేడుకలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. మండపాల నిర్వాహకులు విద్యుత్ సరఫరా, మైక్ సెట్ ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వేడుకల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్‌శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. వేలాడుతున్న వైర్లను సరిచేయాలన్నారు.

కాళేశ్వరం వద్ద విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఆ రోజు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు మహాదేవపూర్ సీహెచ్‌సీ, జీజీహెచ్‌లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కాళేశ్వ రం వద్ద గణేష్ నిమజ్జనం కోసం వచ్చే వాహ నాలకు క్రమసంఖ్యలో పంబర్లు కేటాయించాల న్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశో క్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీపీవో శ్రీలత, ఆర్డీవో రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో కాలుష్య మండలి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను కలెక్ట ర్ రాహుల్‌శర్మ సందర్శకులకు పంపిణీ చేశారు.


మహిళకు మట్టి విగ్రహం అందిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

సెప్టెంబరు 1న సీపీఎస్ రద్దు డిమాండ్‌తో నిరసన

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న జరుపతలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ జిల్లా ఛైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ టీఎన్జీవోస్ భవనంలో సోమవారం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన శ్రీనివాస్ బాట్లాడుతూ...సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహదినంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉదయం 10 గంటలకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టాలని, అనంతరం హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని విజ్ఞప్త చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ, ఎస్. మల్లారెడ్డి, కళ్లెం వెంకట్‌రెడ్డి, యాకూబ్, కొప్పు ప్రసాద్, అవునూరి రవి, గుగులోతు రవీందర్, షైన రోహిత్, లక్ష్మికాంత్, సింగు రమేష్, ముబీన్ అహ్మద్, రమేష్, మురళీ, రవీందర్ పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు

ఆ పిల్లలు అనాథలయ్యారు

● 11నెలల్లోనే తల్లిదండ్రులను కోల్పోయిన కూతుళ్లు

● కిరోసిన్ పోసుకొని తల్లి ఆత్మహత్య

● భార్య మృతితో మద్యానికి బానిసై అనారోగ్యంతో తండ్రి మృతి

కేసముద్రం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): భార్యభర్తల మధ్య విభేదాలు ఆ కుటుంబంలో ఇద్దరు బాలికలను అనాథలుగా మార్చాయి. కుటుంబ కలహాలతో తల్లి కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకోగా ఆమె మృతిని తట్టుకోలేక మద్యానికి బానిసైన తండ్రి అనారోగ్యంతో సరిగ్గా 11 నెలల అనంతరం సోమవారం మృతి చెందాడు. దీంతో వారి ఇద్దరు కుమార్తెలు అనాథలుగా మిగిలిన హృదయవిదారకరమైన ఘటన కేసముద్రం స్టేషన్ కట్టుకాల్వతండాలో చోటు చేసుకుంది. తండావాసులు తెలిపిన ప్రకారం... ఆంగోత్ శ్రీను, సరిత దంపతుల మొదటి కూతురు వర్షిణి కొత్తగూడెంలో స్కాలర్‌షిప్‌తో నడిచే ప్రైవేటు హాస్టల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంకాగా రెండో కూతురు హర్షిణి కల్వల మోడల్ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతోంది.

భార్యభర్తల మధ్య కలహాలతో తల్లి సరిత గత ఏడాది ఇదేనెలలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. చికిత్సపొందుతూ నెల రోజుల అనంతరం గత ఏడాది సెప్టెంబరు 27న మృతి చెందింది. సరిత మృతి చెందిన నాటి నుంచి శ్రీను మద్యానికి బానిసై నెల రోజుల క్రితం నుంచి అనారోగ్యానికి గురై మంచంపట్టాడు. అనారోగ్యంతో ఇంటివద్దనే సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. 11 నెలల వ్యవధిలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ఆ బాలికలు తండ్రి మృతదేహం వద్ద రోదిస్తుండడంతో చూసిన పలువురు మహిళలు కంటతడి పెట్టారు. ఉండడానికి ఒక ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు వారికి లేవని తండావాసులు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఇద్దరు బాలికల భవిష్యత్తు కోసం సహాయం అందించాలని పలువురు కోరుతున్నారు.



తండ్రి మృతదేహం వద్ద రోదిస్తున్న ఇద్దరు కూతుళ్లు

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి


భావనరుషి(ఫైల్)

చిట్యాల, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన స్వతంత్ర్య సమరయోధుడు భావనరుషి (98) సోమవారం మృతి చెందారు. మూడు నెలలుగా అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నారు. కుటుంబ సభ్యులు పలుమార్లు చికిత్స చేయించగా పరిస్థితి విషమించి కన్నుమూశారు. మృతుడికి ఇద్దరు భార్యలు, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఐ ఫోన్ చోరీ చేసి పట్టుబడ్డ కానిస్టేబుల్

జల్సాలకు అలవాటుపడి బావమరిదితో కలిసి దొంగతనాలు

డోర్నకల్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటుపడి బావమరిదితో కలిసి ఫోన్లు చోరీ చేస్తూ ఓ కానిస్టేబుల్ డోర్నకల్ రైల్వే పోలీసులకు పట్టుబడ్డారు. ఈ మేరకు ఖమ్మం రైల్వే పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంజలి సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న హైదారాబాద్‌కు చెందిన బండి ప్రియాంక అనే మహిళ వద్ద నుంచి ఐ ఫోన్-15 మోడల్ చోరీకి గురైనట్లు డోర్నకల్ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన ఫోన్‌ను ఇద్దరు వ్యక్తులు చోరీ చేసినట్లు ఫిర్యాదులో ప్రియాంక తెలిపింది. తాను వారిని గుర్తు పడుతానని మహిళ చెప్పింది. వెంటనే ఖమ్మం సర్కిల్ రైల్వే సీఐ అంజలి డోర్నకల్ రైల్వే పోలీస్ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది యువతి అనుమానించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. అనంతరం నిందితులను పూర్తిస్థాయిలో విచారించగా వారిలో యరమడి రవీందర్ అనే వ్యక్తి రాచకొండ కమిషనరేట్ నందు పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లు తేలింది. చెడు వ్యసనాలు, జల్సాలకు అలవాటు పడిన రవీందర్ మొబైల్ ఫోన్‌ల దొంగతనాలు చేస్తున్నట్లు అంగీకరించారని ఆమె తెలిపారు. మరో వ్యక్తి కానిస్టేబుల్ బావమరిది మేకల నాగసాయి అని విచారణ లో తేలిందన్నారు. ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.



డోర్నకల్ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడ్డ నిందితులతో సీఐ అంజలి, ఎస్సై సురేష్ సిబ్బంది

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	7750	5300
మక్కలు	2232	1521
కందులు	5753	3022
పెసళ్లు	6222	3022
పల్లికాయ (సూక)	6210	5500
పల్లికాయ (పచ్చిది)	3200	2400
పసుపు (కాడి)	9999	7889
పసుపు (గోల)	10288	8996
తేజ మిర్చి	13000	9500
తేజ ఏసీ	-	-
వండర్‌హాట్	15500	12000
వండర్‌హాట్ ఏసీ	-	-
యూఎస్341ఏసీ	14800	9000
దీపిక	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	4000

- వరంగల్ వ్యవసాయం

ప్రజల రుణం తీర్చుకుంటున్నాం..

» ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
» బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయి..
» జనహిత యాత్రలో కాంగ్రెస్ నేతలు



వర్ధన్నపేటలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

వర్ధన్నపేట రూరల్/వర్ధన్నపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : జనహిత పాదయాత్ర సందర్భంగా వర్ధన్నపేటలో సోమవారం రాత్రి జరిగిన కార్నర్ మీటింగ్‌లో పలువురు కాంగ్రెస్ నేతలు బీజేపీ, బీఆర్ఎస్‌లపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కారు నెరవేరుస్తున్న హామీలను, చేపట్టిన పథకాలను వివరించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో తమను గెలిపించారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మిమ్ములను గెలిపించి తీరుతామని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధియే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు పని చేస్తున్నారని తెలిపారు. యూరియా బస్తాలను బీఆర్ఎస్ పార్టీకి చెందిన డైరెక్టర్ ఇంట్లో దాచుకున్నాడని, తిరిగి కాంగ్రెస్ పార్టీ వల్లనే యూరియా కొరత ఏర్పడిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

ప్రజా ధనం దుర్వినియోగం... ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

డోర్నకల్ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోదీ ఆధ్వర్యంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ అంబానీ, అదానీ కుటుంబాలకు దోచి పెడుతున్నారని విమర్శించారు.


మాట్లాడుతున్న మంత్రి సురేఖ

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రజా ధనాన్ని దండుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేసుకుని ఆదర్శంగా నిలిచాడన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.


నినాదాలు చేస్తూ అభివాదం చేస్తున్న మీనాక్షి, మహేశ్‌కుమార్, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు

హిందూ-ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ ప్రభుత్వ విప్ మురళీనాయక్

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ బీజేపీ హిందూ- ముస్లింల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటుందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు సన్న బియ్యం అందించారని గుర్తు చేశారు. బీజేపీ ఓటు చోరీతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. బీహార్‌లో రాహుల్ గాంధీ పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ మద్దతు లభిస్తుందన్నారు.

హామీలను నెరవేర్చుతున్నాం.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన వారందరికీ అందజేస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంటే కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక కండ్లుండి కబోదిలా వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ కుటుంబం త్యాగాల ఫలితంగానే దేశ అభివృద్ధి జరిగిందన్నారు.


వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో జనహిత పాదయాత్రలో పాల్గొన్న మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్

బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే లక్ష్యంగా పని చేస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉండడంతో పాటు విధ్వంసం జరిగిందన్నారు. రెండు దఫాలుగా రాహుల్ గాంధీకి ప్రధానమంత్రిగా అవకాశం వచ్చినా వాటిని త్యాగం చేసిన మహనీయుడని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు.


కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు

ఆలస్యంగా జనహిత పాదయాత్ర

- ట్రాఫిక్‌లో చిక్కుకున్న మీనాక్షి, మహేష్ గౌడ్
- పోలీసులు, కార్యకర్తలకు మధ్య తోపులాట
- ఫొటోలు దిగేందుకు ఎగబడిన నాయకులు
- బోనమెత్తుకొని నృత్యం చేసిన మంత్రి సురేఖ

వర్ధన్నపేట రూరల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : వర్ధన్నపేట నియోజకవర్గంలో తలపెట్టిన కాంగ్రెస్ జనహిత పాదయాత్ర 2 గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటలకు ప్రారంభం కావాల్సిన యాత్ర కరీంనగర్ జిల్లా నుంచి రావాల్సిన ఏఐసీసీ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు ఆలస్యంగా బయలుదేరారు. దీంతో వరంగల్- ఖమ్మం జాతీయ రహదారిపై భారీగా నాయకులు మోహరించారు. వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో వాహనాలు కిక్కిరిసిపోయాయి. దాదాపు నాయుడు పంపు నుంచి ఇల్లంద వరకు భారీగా ట్రాఫిక్ జామైంది. గంట పాటు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి క్లియర్ చేస్తున్న తరుణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. దీంతో జెండా ఎత్తే సమయం దాటిపోతుందని ఆలోచనతో మహేష్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్ రావు ఆవిష్కరించారు. వందేమాతర గేయం, జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించారు.

ఇక కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులు ఏర్పాటు చేసిన రోప్ పార్టీ లోపలికి వచ్చేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. తమ నాయకుడిని కలవడానికి వస్తున్న వారిని నిలువరిస్తున్న తరుణంలో పోలీసులకు, కార్యకర్తలకు వాగ్వాదం తోపులాట జరిగింది. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాదయాత్ర చేస్తున్న తరుణంలో సైతం విపరీతమైన తోపులాట, ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇల్లంద ఎస్సీ కాలనీకి వచ్చిన తర్వాత కాస్తా పాదయాత్ర సజావుగా సాగడం మొదలైంది. ఇల్లంద శివారులో ఉన్న శ్రీ కంఠమహేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నివాళులర్పించారు. గీత కార్మికులతో ఆత్మీయంగా మాట్లాడి వారితో ఫొటోలు దిగారు. పాదయాత్రకు వచ్చిన ముఖ్య అతిథులను మహిళలు కోలాటం, బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. డప్పు కళాకారులు, గిరిజనుల నృత్యం అలరించారు. మంత్రి కొండా సురేఖ బోనమెత్తుకొని నృత్యం చేయడం అందరిలో ఉత్సాహాన్ని నింపింది. నియోజవర్గాల వారీగా వచ్చిన ఎమ్మెల్యేలతో ఫొటోలు దిగేందుకు కార్యకర్తలు ఎగబడ్డారు.

పాదయాత్ర సైడ్‌లైట్స్..

6.00 గం. ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

7.10 గం. కాంగ్రెస్ జనహిత పాదయాత్ర ఇల్లంద నుంచి ప్రారంభమైంది.

8.10 గం. ఇల్లందలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు.

8.20 గం. వర్ధన్నపేట కొత్త బస్టాండ్ వరకు చేరుకున్నారు.

8.26 గం. అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు.

8.30 గం. కార్నర్ మీటింగ్ సభా ప్రాంగణం పైకి వచ్చారు.

9.30 గం. మీటింగ్ ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యారు.

-ఆంధ్రజ్యోతి, వర్ధన్నపేట రూరల్

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు

» టీపీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మల దహనం
» మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ హౌస్ అరెస్టు


ఎల్కతుర్తిలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

ఎల్కతుర్తి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద సోమవారం టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రెండవ విడత జనహిత పాదయాత్రలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నిరసన వ్యక్తం చేశారు. ఎలాంటి ఘటనలు చేటుచేసుకోకుండా ఎల్కతుర్తి పోలీసులు బీజేపీ మండల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అయినప్పటికి కొందరు నాయకులు పోలీసుల కళ్లు కప్పి చౌరస్తాకు చేరుకుని మహేష్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దిష్టిబొమ్మను పక్కకు లాగేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాకేష్, అల్లి కుమార్, పోలు కోటి, శివసేన పాల్గొన్నారు. పాదయాత్ర సందర్భంగా ఎలాంటి సంఘటనలు చేసుకోకుండా ఉండేందుకు మండల పార్టీ నాయకులను ఎల్కతుర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచుకుని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్‌యాదవ్, నాయకులు కుడితాడి చిరంజీవి, జనగం కిష్టయ్య, చిదురాల వెంకటేష్, ఎర్రగోల్ల రాజు తదితరులున్నారు.

ముల్కనూర్‌లో..

భీమదేవరపల్లి(ఆంధ్రజ్యోతి): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు సోమవారం దహనం చేశారు. విషయం తెలుసుకున్న ముల్కనూర్ ఎస్ఐ రాజు సిబ్బందితో వచ్చి అడ్డుకున్నారు. అనంతరం బీజేపీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ జనహిత పాదయాత్రలో టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తప్పుడు ఆరోపణలు చేస్తూ పాదయాత్ర చేస్తున్నారని, ఇలా ఇస్తే బీజేపీ నాయకులు తిరగబడుతారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్, మండలాధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల కొంరయ్య, దుర్గాసింగ్, అయిత సాయి, దొంగల రాణా, మొలుగు సంపత్, సదానందం, రాజేందర్, వైకుంఠం, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొండేటి హౌస్ అరెస్టు

వర్ధన్నపేట (ఆంధ్రజ్యోతి) : వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన జనహిత యాత్రను అడ్డుకుంటామని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ప్రకటించడంతో సోమవారం ఉదయం నుంచి హన్మకొండ హంటర్ రోడ్డులోని ఆయన గృహంలో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

వర్ధన్నపేట మండలంలో..

వర్ధన్నపేట రూరల్ (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కట్ర్యాల, కడారిగూడెం గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జడ సతీష్‌లతో పాటు పలువురికి స్టేషన్‌కు తరలించారు. జనహిత పాదయాత్ర సందర్భంగా ఎలాంటి ఆందోళనలు, నిరసనలు తెలియచేయకుండా ఉండాలని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను నొక్కడం సరైన పద్దతి కాదన్నారు.


ముల్కనూర్‌లో టీపీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

బీజేపీది దొంగ ఓట్ల రాజకీయం

(5వ పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ చూస్తున్నారని తెలిపారు. మోదీ, అమిత్ షా చేసిన పన్నాగం వల్లనే మహారాష్ట్రతో పాటు బీహార్ లాంటి రాష్ట్రాల్లో ఓడిపోయామన్నారు. డీకే అరుణ, బండి సంజయ్ లాంటి వారు తన సవాల్ పై విమర్శలు చేస్తున్నారని చిత్తశుద్ధి ఉంటే బీసీల కోసం మాట్లాడాలని హితవు పలికారు. ఎలక్షన్ కమిషన్ స్వయం ప్రతిపత్తి గల సంస్థ, ఏ పార్టీకి వత్తాసు పలకొద్దు కానీ బీజేపీకి అనుకూలంగా ఉందన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు ఎంతో మంది మహరాష్ట్రలో ఉన్నారు. వారు ఇక్కడ, అక్కడ ఓటేస్తారని అలా వేయొచ్చా అని ప్రశ్నించారు.

42 శాతం బీసీ రిజర్వేషన్ పెంచి బహుజన వర్గాల కోసం తీర్మానం చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. కిషన్ రెడ్డికి భయపడి బండి సంజయ్ లాంటి వారు ప్రశ్నించకుండా భయపడతున్నారని తెలిపారు. పుట్టుకతో బీసీనంటే కాదని, మనం చేసే విధానంలో, మన చేసే పనిలో ఉండాలని బండి సంజయ్ గుర్తు పెట్టుకోవాలన్నారు. బీసీలుగా ఎదిగి, బీసీలు చెప్పుకుని తిరగుతూ నేడు బీసీలకు అన్యాయం చేస్తున్న వీరు రేపు బీసీలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అట్టడుగున ఉన్న వారిని కూడా పైకి తీసుకురావాలనే ఆలోచనతో పనిచేస్తున్నామని స్పష్టంచేశారు. వర్ధన్నపేటలో కొన్ని వేల ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పదేండ్లలో ఎవరికి ఇండ్లు రాలేదని, కానీ ఇప్పుడు అందరికీ అందరికీ వస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్షమే లేదని, కాంగ్రెస్ పార్టీ అంటేనే భయాందోళనకు గురై దిక్కుతోచక తిరుగుతున్నారని ఆరోపించారు.

ఈ పాదయాత్రలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ మురళీ నాయక్, మహబూబాద్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నల్గొండ ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, పార్టీ నేతలు దొమ్మటి సాంబయ్య, ఝాన్సీరెడ్డి, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్‌లను గజమాలతో సన్మానిస్తున్న మంత్రి కొండా సురేఖ-మురళీధర్‌రావు దంపతులు

స్వాగతం పలికిన కొండా దంపతులు

వరంగల్ సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): జనహిత పాదయాత్ర చేపట్టి వర్ధన్నపేటకు వెళుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌లకు సోమవారం సాయంత్రం హంటర్‌రోడ్‌లో మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు దంపతులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి అందరూ కలిసి వర్ధన్నపేటకు తరళివెళ్లారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..


కేయూ సెకండ్ గేట్ వద్ద స్వాగతం పలుకుతున్న నాయకులు

హనుమకొండ సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జనహిత యాత్ర జరుగుతున్న సంగతి విదితమే. సోమవారం వర్ధన్నపేటలో జరిగే జనహిత యాత్రలో పాల్గొనేందుకు వెళ్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్, మీనాక్షి నటరాజన్‌కు హనుమకొండ కేయు సెకెండ్ గేట్ వద్ద నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమం జరిగింది. బాణసంచా పేల్చారు. మహేశ్‌కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్‌ను పూల మొక్కలు అందించి రాజేందర్ రెడ్డి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టరు పెరుమాండ్ల రామకృష్ణ, జీడబ్ల్యూఎంసీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్, టీపీసీసీ నాయకుడు బత్తిని శ్రీనివాస్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, రాష్ట్ర ఫిషరీస్ కమిటీ సభ్యుడు మండల సమ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో ..

ఎల్కతుర్తి (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌లకు ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. చొప్పదండి నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర ముగించుకుని వర్ధన్నపేటకు వెళ్తూ మార్గమధ్యలోని ఎల్కతుర్తిలో ఆగారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా పేల్చి శాలువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టీపీసీసీ సభ్యుడు అశోక్‌రెడ్డి, నాయకులు సంతాజీ, గొలి రాజేశ్వర్ రావు, అంబాల శ్రీకాంత్, బొల్లేపోగు రమేష్‌బాబు, బచ్చు శ్రీధర్‌రావు, పెండ్యాల తిరుపతి, శనిగరపు సాహు, పుల్లూరి శ్రీధర్‌రావు, మంద సుమన్, దూలం ప్రభాకర్‌గౌడ్, బత్తిని రవీందర్‌గౌడ్, రంజిత్‌రెడ్డి, ముప్పు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో చోరీలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్


నిందితుడు, ఆభరణాలను మీడియాకు చూపుతున్న పోలీసులు

గిర్మాజీపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): వరంగల్, నెక్కొండ రైల్వేస్టేషన్‌లలో ప్రయాణికుల ఆభరణాలు చోరీ చేసిన పల్లపు గోపిని సోమవారం వరంగల్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఆర్‌పీఎఫ్ సీఐ కె.శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి జీఆర్‌పీ సీఐ పి.సురేందర్ మీడియాతో మాట్లాడారు. జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసులు సోమవారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన గోపిని అదుపులోకి తీసుకుని విచారించగా తను వరంగల్, నెక్కొండ రైల్వేస్టేషన్‌లలో బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు అంగీకరించాడని అన్నారు. విజయవాడకు చెందిన గోపి ప్రస్తుతం మహబూబాబాద్ పట్టణంలో కూలీ పనిచేసుకుంటూ రైల్వేస్టేషన్‌లలో దొంగతనాలకు పాల్పడుతున్నాడని అన్నారు. అతడి వద్ద రూ.5 లక్షల 50 వేల విలువైన 56.083 గ్రాముల బంగారు నెక్లెస్, బంగారు గొలుసు, రెండు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని కాజీపేట రైల్వేకోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు పంపించారని వారు వివరించారు. తనిఖీలో జీఆర్‌పీ కానిస్టేబుళ్లు, డి.రాము, ఎం.డి.రియాజుద్దీన్, ఎం.నాగరాజు, ఆర్‌పీఎఫ్ ఎఎస్సై బి.రామకృష్ణ, కానిస్టేబుల్ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసమే హత్య

» భార్యను చంపిన కేసులో భర్త అరెస్టు
» వివరాలు వెల్లడించిన ఏఎస్పీ ప్రకాశ్

మట్టెవాడ ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కావాలన్న ఆపేక్షతో కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్తను వరంగల్ పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను వరంగల్ ఏఎస్పీ శుభం ప్రకాశ్ సోమవారం మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో మీడియాకు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్య తండాకు చెందిన బానోత్ గణేశ్‌కు సూర్యాపేట జిల్లా నూతనకల్లు మండలం దర్శినపల్లికి చెందిన బాదావత్ గౌతమిని ఇచ్చి గత మే నెలలో వివాహం చేశారు. వరకట్నం కింద రూ.2.5 లక్షల నగదు, రెండు తులాల బంగారు చైన్, ఉంగరం ఇచ్చారు. దీంతో పాటు గణేశ్ తల్లికి తులం బంగారు పుస్తెలు, మరో 15 తులాల బంగారు ఆభరణాలను గౌతమికి చేయించారు. అంతేగాకుండా 150 గజాల స్థలాన్ని గణేశ్ పేరు మీద చేయిస్తామని ఒప్పుకున్నారు. గణేశ్ గౌతమిల కాపురం నెల రోజుల పాటు సజావుగా జరిగింది. తర్వాత భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తూ అదనపు కట్నం కావాలని ఇబ్బందులకు గురిచేసేవాడు. దీంతో రూ. లక్ష ఇచ్చి ఫైనాన్స్‌లో ఆటో కొనిచ్చారు. గత జూలై నుంచి వరంగల్ హంటర్‌రోడ్డులోని పద్మావతి గార్డెన్ పక్కన అద్దెకు ఉంటూ గణేష్ ఆటో నడుపుతున్నాడు. అయినా డబ్బులు సరిపోవడం లేదని గొడవ చేయడంతో గౌతమి తల్లిదండ్రులు మరో రూ.లక్ష ఇచ్చారు. అయినా తృప్తి చెందని గణేశ్ గౌతమితో సక్రమంగా కాపురం చేయకుండా తన క్లాస్‌మేట్ అయిన మరో యువతిని పెళ్ళి చేసుకోవాలని భావించి గౌతమిని చంపాలని నిర్ణయించుకున్నాడు. తనకు ఇస్తానని చెప్పిన 150 గజాల స్థలం ఇవ్వడం లేదనే నెపంతో గౌతమిని హింసించేవాడు. దీంతో పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించి సర్ది చెప్పారు. ఐనప్పటికీ తీరు మార్చుకోని గణేశ్ ఆగస్టు 23న శనివారం రాత్రి గౌతమి నిద్రలో ఉండగా బెడ్‌షీట్‌తో ఊపిరి ఆడకుండా చేసి గౌతమిని చంపేశాడు. తర్వాత తను పిలిచినా పలుకడం లేదంటూ బంధువులకు ఫోన్ చేశాడు. వారు వచ్చి గౌతమిని ఎంజీఎంకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసిన పోలీసులు సోమవారం గణేశ్‌ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. 24 గంటల్లోనే కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన మట్టెవాడ ఇన్స్‌పెక్టర్ ఎం.కరుణాకర్, ఎస్సై ఎస్.శివకృష్ణ, కానిస్టేబుళ్లను ఏఎస్పీ అభినందించారు.


నిందితుడు గణేశ్ అరెస్టును చూపుతున్న ఏఎస్పీ శుభం ప్రకాశ్

'ఉత్కర్ష్'తో ఆదివాసీలకు లబ్ధి చేకూరాలి

ములుగు కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ధర్తీ అబా జన్‌జాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్ (డీఏజేజీయూఏ)తో చివరి ఆదివాసీలకు లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ దివాకర అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదికర్మ యోగ అభియాన్ కార్యక్రమంపై సోమవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని గిరిజనులందరినీ అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ఆదికర్మ యోగి కార్యక్రమాల ద్వారా ఏడు శాఖల నుంచి అధికారులను రాష్ట్రస్థాయి శిక్షణకు పంపించినట్టు తెలిపారు. అన్నిశాఖల సమన్వయంతో సంపూర్ణమైన ప్రభావంతమైన మార్పుల కోసం ప్రభుత్వ యత్నాలను ఏకీకృతం చేసి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాలకు కీలక సేవలను విస్తరింపజేయడంలో భాగంగా 17శాఖల పరమైన మంత్రిత్వశాఖల సమన్వయంతో 25 సృజనాత్మకతలను ముఖ్యంగా మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య, జీవనోపాధి కల్పించడం గురించి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు సీహెచ్.మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.



బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దివాకర

ప్రశాంత వాతావరణంలో నవరాత్రోత్సవాలు నిర్వహించాలి

జిల్లాలోని ఉత్సవ మండళ్ల నిర్వాహకులు గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కలెక్టర్ దివాకర అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమై మాట్లాడారు. విద్యుత్, మునిపిపల్, పంచాయతీ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో జిల్లాకేంద్రతోపాటు ఏటూరునాగారంలోని ముల్లకట్ట, రామన్నగూడెం, మంగపేట మండలాల్లో లోలెవల్‌లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్‌తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్, పంచాయతీశాఖ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని, నిమజ్జన ప్రాంతంలో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు ు. ఎస్పీ శబరీశ్ మాట్లాడుతూ నిర్వాహకులు పోలీస్ వెబ్‌సైట్‌లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు సీహెచ్.మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆర్డీవో వెంకటేశ్, డీఎస్పీ రవీందర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించాలి

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే వినతులకు ప్రాధాన్యమిస్తూ ఆయా సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ దివాకర ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగగా వినతులను ఆయన స్వీకరించారు.

ఖననం చేసిన శవానికి పోస్టుమార్టం

మల్హర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి) : ఖననం చేసిన శవానికి పోస్టుమార్టం చేసిన ఘటన మండలంలోని వల్లెంకుంటలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వల్లెంకుంట గ్రామానికి చెందిన వేల్పుల వెం కటి(46) ఈ నెల 17న మృతి చెందాడు. అతడి మృతిపై కుటుంబ సభ్యులు ఈ 18న అంత్యక్రియలు (ఖననం) నిర్వ హించారు. వెంకటి కూలి పనికి వెళ్లిన చోట విద్యుదా ఘాతానికి గురైనట్లు గ్రామంలో ప్రచారం సాగడంతో అతడి భార్య రాజేశ్వరి ఈనెల 21న కొయ్యూర్ పోలీసులను ఆశ్రయించింది. తన భర్త మరణంపై అనుమానం ఉందని ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన తాము వెంకటి శవాన్ని వెలికితీశామని ఎస్సై తెలిపారు. తహసీల్దార్ రవికుమార్ ఆధ్వ ర్యంలో కేఎంసీ డాక్టర్లు నవీన్‌కుమార్, జితేందర్ ద్వారా పోస్టుమార్టం నిర్వహించినట్లు చెప్పారు.



వెంకటి (ఫైల్)

మొక్కలు నాటాలి.. సంరక్షించాలి : సింగరేణి జీఎం

కృష్ణకాలనీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జంగేడు జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మొక్కలు నాటారు. భూపాలపల్లి భూభాగం పచ్చదనంతో వెల్లువిరిసేలా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎన్విరాన్‌మెంటల్ అధికారి పి. పోషమల్లు, సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, ఫారెస్ట్ అధికారి రాహుల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న సింగరేణి జీఎం

నేటి నుంచి జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

వెంకటాపూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మంగళవారం నుంచి సెప్టెంబరు 8 వరకు జరిగే జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో గోపాల్‌రావు సోమవారం ఒక ప్రకటనలో వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. వయసుకు పరిమితి లేకుండా ఎవరైనా నేత్రాలు దానం చేయొచ్చని తెలిపారు. కళ్లజోడు పెట్టుకునేవారు, బీపీ, షుగర్, ఉబ్బసం బాధితులు, కంటిశుక్లాల ఆపరేషన్ చేయించుకున్నవారు సైతం నేత్రదానం చేయొచ్చని పేర్కొన్నారు. హెపటైటిస్, ఎయిడ్స్ తదితర వ్యాధులు ఉన్నవారు చేయకూడదని తెలిపారు.

గొత్తికోయగూడెంలో వైద్యశిబిరం

గోవిందరావుపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్వాయి గ్రామ పంచాయతీ పరిధిలోని జారుడుబండ గొత్తికోయగూడెంలో సోమవారం గోవిందరావుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం జరిగింది. ఈసందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు గూడెంలోని 35 మందికి డెంగీ, మలేరియా, ఆర్‌డీటీ పరీక్షలు నిర్వహించగా నెగెటివ్‌గా నిర్ధారణ అయింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గూడెంవాసులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆతదుపరి ఇంటింటికీ తిరుగుతూ దోమలమందు పిచికారీ చేయించారు. శిబిరంలో హెల్త్ అసిస్టెంట్లు జంపయ్య, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

గోవిందరావుపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్వాయి గ్రామంలో లబ్ధిదారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సోమవారం ఎంపీడీవో మమత, పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు చేపట్టే ఇళ్ల నిర్మాణాలను బట్టి విడతల వారీగా బిల్లులు అందజేసామన్నారు. నిర్మాణానికి ఇసుక, ఇటుక, సిమెంటు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.5లక్షల వ్యయంతోనే కుటుంబం నివసించేలా చేపట్టాలని, అప్పులపాలు కాకుండా చూసుకోవాలన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, లబ్ధిదారులు ఉన్నారు.

యూరియాను అందించాలి : బీఆర్ఎస్

వెంకటాపురం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రైతులకు సరిపడా యూరియా అందించాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బ్లాక్ మార్కెట్‌లో రూ.250కు అమ్మాల్సిన యూరియా బస్తా రూ.300నుంచి రూ.350 వరకు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి జరుగుతోందని, దీంతో స్థానిక రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యూరియా ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దర్రా దామోదర్, వేల్పూరి లక్ష్మీనారాయణ, ముడుంబ శ్రీనివాస్, జాగర శివాజీ, సాయి, మాధురి, పర్శిక పగిడిద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

వాజేడు ఐటీఐలో అడ్మిషన్లు ప్రారంభం

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వాజేడు ప్రభుత్వ ఐటీఐలో ఏటీసీ అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని, పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్‌దివాకర పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం ప్రభుత్వ ఏటీసీ సెంటర్లకు ప్రత్యేక అధికారిగా నియమతులైన ఎం.రాజేంద్రప్రసాద్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏటీసీ కోర్సులో అడ్మిషన్ పొందేందుకు అర్హులైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆన్‌లైన్ వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్://ఐటీఐ.తెలంగాణ.జీవోవీ.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

కాటారం వాసులకు జాతీయ అవార్డు

కాటారం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత విద్యాలయం కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషితకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డులు దక్కాయి. హైదరాబాద్‌లో జరిగిన ఎడ్యుటెక్ ఎక్స్‌పో-2025 కార్యక్రమంలో ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్యా సేవలు అందించి, ఎంతో మంది విద్యార్థులను ఉన్నతస్థాయిలో నిలిచేందుకు కృషి చేసిన విద్యాలయం ప్రతినిధులకు నిర్వాహకులు అవార్డులను అందించారు. ఎడ్యుటెక్ ఎక్స్‌పో కార్యక్రమంలో విద్యారంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, ఏఐ ఇంటిగ్రేషన్‌పై శిక్షణ తీసుకోవడంతోపాటు అవార్డులు సాధించడం ఆనందంగా ఉందని కార్తీక్‌రావు, కృషిత తెలిపారు.



అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ కృషిత

కమీషన్‌ను విడుదల చేయాలి : రేషన్ డీలర్లు

కాటారం, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): తమకు ఐదు నెలలుగా రావాల్సిన కమీషన్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేశారు. రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. సంఘం నేతలు కలీం, నెహ్రూ, రామారావు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- మల్హర్ (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను తమకు చెల్లించాలని రేషన్ డీలర్లు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కమీషన్ రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతూ అప్పుల పాలవుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు బూడిద సురేష్, ప్రధాన కార్యదర్శి జంబోజు రమణయ్య, డీలర్లు రేపాల ధనుంజెయులు, నర్సయ్య, పురుషోత్తం, శంకర్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

కాటారం, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలని కాటారం డీఎస్పీ అమరగాని సూర్యనారాయణ అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. కాటారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో డివిజన్ పరిధిలోని ఐదు మండలాల వినాయక మండపాల కమిటీ సభ్యులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. గణేష్ మండపాల నిర్వహకులు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవా లన్నారు. నిర్వహకులు నిబంధనలు కచ్చితంగా పాటించి పోలీసులక సహకరించాలన్నారు. మండపాల వద్ద అల్లర్లు, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ప్రతినిధుల దేనన్నారు. నిమజ్జనం రోజున త్వరగా వెళ్లి సంబంధిత జలవనరుల్లో విగ్రహాలను నిమజ్జనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జునరావు, మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్‌రావు, కాటారం, మహా ముత్తారం, మహదేవపూర్ ఎస్సైలు శ్రీనివాస్, రాజశేఖర్, మహేందర్, పవన్ పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం మండల కమిటీ ఎన్నిక

మొగుళ్లపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కుమ్మరి సంఘం మండల నూతన కమిటీని సోమవారం మండల ఇన్‌చార్జి తాటికంటి శంకర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండారపు రఘుపతి, ఉపాధ్యక్షులుగా శనిగరపు శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఆశాడపు వెంకటేష్, కోశాధికారిగా పోతుగంటి ఓదెలు, సహాయ కార్యదర్శిగా శనిగరపు రవీందర్, కార్యదర్శిగా పోతుగంటి వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా శనిగరపు శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడిగా పోతుగంటి సాయిలు, సభ్యులుగా సురేష్, మల్లయ్య, రవీందర్, తిరుపతి, రాజు ఎన్నికయ్యారు.

అర్చక ఉద్యోగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గణేష్

మంగపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): అర్చక ఉద్యోగుల మలిదశ సాధన సమితి ఉద్యోగులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ కాంట్రాక్ట్ ఉద్యోగి గొల్లపల్లి గణేష్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ భోలక్‌పూర్‌లోని భవానీ శంకర్ దేవాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో కార్యవర్గాన్ని ఖరారు చేయగా గణేష్‌ను సమితి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



హైదరాబాద్‌లో గణేష్‌ను సత్కరిస్తున్న అర్చక ఉద్యోగులు

హాస్టల్స్‌లో ఆహార నాణ్యతపై దృష్టి పెట్టాలి

అధికారులతో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్



డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యతను అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, భోజన నాణ్యత రక్షణ తదితర అంశాలపై ఆయన కలెక్ట రేట్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోయినా, ఇబ్బందులకు గురిచేసినా ప్రత్యేక అధికారులు, పోలీసు, క్లస్టర్ అధికారులు కఠిన చర్యలకు సిఫారస్ చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతి కోసం పనిచేయాలి గానీ వారిని బలిచేసే ప్రయోగాలు చేయడం నేరమన్నారు. క్లస్టర్ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో రవి, డీఈవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులను సన్మానించిన కలెక్టర్

నీతి ఆయోగ్ యాస్పిరేషన్ పలిమెల, మహాముత్తారం బ్లాక్స్‌లో మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన అధికారులను కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. డీఎంహెచ్‌వో మధుసూదన్, డీఆర్డీవో బాలకృష్ణ, డీఈవో రాజేందర్, సంక్షేమశాఖ అధికారి మల్లీశ్వరిని ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి సన్మానించారు.

వినతులపై సత్వరమే స్పందించాలి

ప్రజావాణి వినతులపై సత్వరమే స్పందించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే వినతులపై ప్రత్యేక శ్రద్ధపెట్టి, ఆయా సమస్యలను సత్వరంగా పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వినతులతో పాటు ప్రజాభవన్ హైదారాబాద్ నుంచి వచ్చిన వాటిని పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ప్రజావాణిలో 53 వినతులు వచ్చాయి. ప్రజావాణిని గైర్హాజరైన అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి జాబితాను పరిశీలించి మెమోలు జారీ చేయాలని ఏవోను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కరంలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో రవి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

వెంకటాపురం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ ముత్యం రమేష్ హెచ్చరించారు. సోమవారం ఆయన మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. ర్యాగింగ్‌కు ఎలాంటి చోటులేకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే 8712670114, 8712670098 నంబర్లకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం డ్రగ్స్, ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఎస్సై కొప్పుల తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

- ఏటూరునాగారం (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సోమవారం కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్సై రాజకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ర్యాగింగ్ నేరమన్నారు. దీనికి ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి.జ్యోతి, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణితో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటాపురం సీఐ రమేష్

- గోవిందరావుపేట (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని పస్రా సీఐ దయాకర్ హెచ్చరించారు. మం డలంలోని చల్వాయి కస్తూర్బా విద్యాలయం, మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చల్వాయి మోడల్ స్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేర్వేరుగా ర్యాగింగ్, మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలు జరిగింది. ఈసందర్భంగా సీఐ దయాకర్ మాట్లాడుతూ విద్యార్థులు, ర్యాగింగ్, మత్తుపదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని ర్యాగింగ్ చేసుకోరాదని సూచించారు. శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాల, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు.ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినా, మత్తుపదార్థాల జోలికి వెళ్లినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పస్రా ఎస్సై కమలాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు ద్విచక్రవాహనాల ఢీ

ముగ్గురికి తీవ్ర గాయాలు ● ఒకరి పరిస్థితి విషమం

చిట్యాల, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని నవాబుపేట గ్రామ కూడలిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగుళ్లపల్లి మండలం బగ్గాపల్లికి చెందిన మహ్మద్ అంకూస్, సలీమ దంపతులు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి ఇంటికి బయల్దేరారు. ఈక్రమంలో అదే మండలానికి చెందిన పెద్దకోమటి పల్లి గ్రామస్థుడు గడ్డం శివకుమార్ సొంత పని నిమిత్తం చిట్యాలకు ద్విచక్ర వాహనంపై అటువైపు వచ్చాడు.



ఆస్పత్రిలో క్షతగాత్రుడు శివకుమార్

ఈ క్రమంలో నవాబుపేట ప్రధాన కూడలి మలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ముగ్గురు తీవ్రంగా గాయపడగా వారిని చిట్యాల సామాజిక ఆస్పత్రికి తరలించారు. శివకుమార్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. అంకూస్, సలీమాను మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

కాటారం (ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం రెండు ప్రమాదాలు వేర్వేరుగా జరగ్గా ఇద్దరు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రత్యక్ష సాక్షులు, బాధితుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాముత్తారం మండలం యామన్‌పల్లికి చెందిన గోగు రాజయ్య బైక్‌పై కాటారం వస్తుండగా పోతులవాయి వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో అతడివకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మరో సంఘటనలో మహదేవపూర్ మండలం బెగులూర్ గ్రామానికి చెందిన దూలం నగేష్ కారులో కాటారం వస్తుండగా జాతీయ రహదారిపై సబ్‌స్టేషన్‌పల్లి స్టేజీ వద్ద లారీని తప్పించబోయి చెట్టును ఢీకొన్నాడు. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో నగేష్ స్వల్పగాయాలతో బయటపడ్డట్టు స్థానికులు తెలిపారు.



క్షతగాత్రుడు రాజయ్య

ఎంపీ ఈటలను కలిసిన బీఎంఎస్ నాయకులు

కృష్ణకాలనీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను భూపాలపల్లి బీఎంఎస్ నాయకులు కలిశారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వచ్చే నెల 3న నిర్వహించనున్న కార్మిక పోరాట బహిరంగ సభకు హాజరు కావాలని కోరారు ఈటలతో పాటు సంఘం జాతీయ నాయకులు కొత్తపల్లి లక్ష్మారెడ్డి బహిరంగ సభకు హాజరవుతారని బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ తెలిపారు. ఈటెలను కలిసిన వారిలో దుస్స భాస్కర్, బోడకుంట శ్రీదర్, చల్ల వేణు తదితరులు ఉన్నారు.

మట్టి ప్రతిమలను పంపిణీ చేసిన విద్యార్థినులు

వాజేడు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ వినాయక మట్టి ప్రతిమలను తయారు చేశారు. సోమవారం అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల్లో వాటిని అధికారులకు అంద జేశారు. వారిని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గోదాం ఇన్‌చార్జిగా ప్రేమ్ కుమార్

చిట్యాల, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : చిట్యాల సివిల్ సప్లయ్ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం ఇన్‌చార్జిగా బందెల ప్రేమ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఇన్‌చార్జిగా పనిచేసిన గంగాధర రాజు హనుమకొండ జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రేమ్‌కుమార్ సివిల్ సప్లయ్, హెచ్‌పీ గ్యాస్ గోదాం ఇన్‌చార్జిగా నియామకం అయ్యారు. బదిలీపై వెళ్లిన గంగాదర రాజును హమాలీలు ఘనంగా సన్మానిం చారు. ఈకార్యక్రమంలో హమాలీ మేస్త్రీ సరిగొమ్ముల సురేష్, కార్మికులు బండారి మధుకర్, కట్కూరి కుమార్, శీలపాక నాగరాజు, గుర్రం నాగేంద్రబాబు, ముత్యాల మొగిలి, కట్కూరి హరీశ్ ఆరెపెల్లి వినోద పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు పరిష్కరించండి : బీజేపీ

ములుగు రూరల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. ఈ మేరకు ఆయనతోపాటు పలువురు పార్టీ నేతలు తహసీల్దార్‌కు సోమవారం సోమవారం అందజేశారు. మండలంలోని గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. ములుగు పట్టణంలోని పలు వీధుల్లో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ సరిగా లేకపోవడంతో రవాణా కష్టాలు తప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర ప్రతినిధి స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, ఉపాధ్యక్షులు జినుకల కృష్ణారావు, జిల్లా ప్రతినిధి సూర్యదేవర విశ్వనాథ్, కోశాధికారి రాజ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇమ్మడి రాకేష్, లవన్ కుమార్, రమేష్, శ్రీహరి, సంపత్, ప్రమోద్, ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, ప్రధాన కార్యదర్శులు లకావత్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



ములుగులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నేతలు

- కాటారం (ఆంధ్రజ్యోతి): మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్ అన్నారు. ఈ సోమవారం తహసీల్దార్ నాగరాజుకు బీజేపీ జిల్లా, మండల నాయకులు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వినతిపత్రం అందించారు. బొమ్మన భాస్కర్‌రెడ్డి, దుర్గం తిరుపతి, జిల్లెల్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

గణపురం, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): నూతన సర్కిల్ కార్యాలయం ఏర్పాటు తో సీఐగా బాధ్యతలు స్వీకరించిన కర్నా కర్‌రావును బీఆర్ఎస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐని కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు మధుసుదన్ రావు, ఉదుత సాంబయ్య, శ్రీనివాస్, నాయకులు అశోక్, రవి, జన్నయ్య, కుమార స్వామి, రాజు, దేవేందర్ రావు, సాంబయ్య ఉన్నారు.